



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 290

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 29 మార్చి 2024


## ఇవి మన తలరాతలు మార్చే ఎన్నికలు

● ఈ చిన్నోడు చేసినంత ఆ ముసలాయన చేయలేకపోయాడు ● 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన ఆ వ్యక్తి అనుభవం మీ జీవితాలు మార్చిందా? ● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి







**నంద్యాల,కలంకౌంటర్ :** అక్కాచెల్లెమ్మల ముఖాల్లో సంతోషం నింపేందుకు, పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు గత 58 నెలల కాలంలో తాను బటన్‌లు నొక్కి నేరుగా అకౌంట్‌లలో నగదు జమ చేస్తున్నానని ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం బస్సు యాత్ర చేపట్టిన ఆయన రెండో రోజైన గురువారం ఎర్రగుంట్లలో ప్రజలు, మేధావులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. సీఎం జగన్ మాట్లాడుతూ ఎక్కడా లంచాలు, ఎక్కడా వివక్ష లేవు. ఏ పార్టీ అని చూడకుండా అర్హత ఉంటే చాలూ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. ప్రభుత్వ పథకాలతో కేవలం ఒక్క ఎర్రగుంట్లలోనే 93 శాతం మంది లబ్ధి పొందారు అని సీఎం జగన్ వివరించారు. ఈ సందర్భంగా వివిధ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని స్వయంగా ఆయన గణాంకాలతో వివరించారు. అమ్మ ఒడి కింద ఒక్క ఎర్రగుంట్లలో 1,043 మంది తల్లులకు లబ్ధి చేకూరింది. రూ. 4.69 కోట్లు అందించారు. వైఎస్సార్ ఆసరా ద్వారా రూ. 3 కోట్లకు పైగా అందించారన్నారు.

**మన భవిష్యత్తు కోసం ఓటేయాలి :** ఎర్రగుంట్లలో ఆరోగ్యశ్రీ కింద రూ. 2 కోట్లకుపైగా అందించారని, ఎర్రగుంట్లలో 1,496 ఇళ్లకుగానూ 1391 ఇళ్లకు లబ్ధి చేకూరిందన్నారు. ఎర్రగుంట్లలో చేదోడు కింద రూ. 31.20 లక్షలు అందించారని, మొత్తంగా ఎర్రగుంట్లకు ఈ 58 నెలల కాలంలో రూ. 48.74 కోట్లు అందించారని, ఎర్రగుంట్లలో 93.06 శాతం మందికి సంక్షేమం అందిందన్నారు. నా కంటే ముందు చాలామంది సీఎంలుగా చేశారు. నా కన్నా వయసు, అనుభవం ఉన్న వ్యక్తులు ముఖ్యమంత్రులుగా చేశారు. నా కంటే ముందు 75 ఏళ్ల వయసున్న ఓ ముసలాయన కూడా పరిపాలన చేశాడు. వయసులో నేను చాలా చిన్నోడిని. ఈ చిన్నోడిగా అడుగుతున్నా. 14 ఏళ్లు ముఖ్యమంత్రి గా చేసిన ఆ వ్యక్తి అనుభవం మీ జీవితాలు మార్చిందా?. ఆలోచన చేయండి. ఈ మార్పు కొనసాగడం ఎంత అవసరమో ఆలోచన చేయండని సీఎం జగన్ ఎర్రగుంట్ల ప్రజలను కోరారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా గ్రామాలు బాగుపడ్డాయని, ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు నాడు-నేడుతో మారిపోయాయన్నారు. మీ బిడ్డ పాలనలో మార్పు ఏ స్థాయిలో జరిగిందో ఆలోచించండి. ఇవి మన తలరాతలు మార్చే ఎన్నికలు. మన భవిష్యత్తు కోసం ఓటేయాలి. జరిగిన మంచిని చూసి ఓటేయండని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎర్రగుంట్ల ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో వికలాంగుడైన లబ్దిదారుడు ప్రసాద్ మాట్లాడుతూ నేను, నా భార్య వికలాంగులం. మాకు పెన్షన్ ఆరు వేలు వస్తోంది. జగనన్న అందిస్తున్న సాయం వల్ల మేము ఎంతో సంతోషంగా ఉన్నాం. జగనన్న మేలు మా జీవితంలో మరిచిపోలేం. సీఎం జగన్ గొంతులా మిమిక్రీ చేయడంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా కేకలు వేశారు. మరో లబ్ధిదారుడు మాట్లాడుతూ తన కుమారుడికి ఆరోగ్య శ్రీ కింద ఎంతో మేలు జరిగింది. పెద్ద పెద్ద ఆసుపత్రుల్లో చేయాల్సిన వైద్యం ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగింది. దీంతో, నా కుమారుడు మీ దయతో ఆరోగ్యంగా ఉన్నాడు. దేశంలోనే నెంబర్ వన్ సీఎం జగన్ అని కితాబిచ్చారు. ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి మాట్లాడుతూ మరో 45 రోజుల్లో ఎన్నికలు జరగనున్నందున అందరూ రకరకాల జిమ్మిక్కులతో పగటివేషగాళ్ల మాదిరి మీ ముందుకు వస్తున్నారు. సీఎం జగన్ 2019లో సుదీర్ఘ పాదయాత్ర చేసినప్పుడు అధికారంలోకి వస్తే రైతు భరోసా, అమ్మఒడి, చేయూత వంటి సంక్షేమ పథకాలతో నవరత్నాలను ప్రకటించారు. ఆ పాదయాత్రలో మీ మద్దతు చూరగొని 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ నేరుగా మీకే అందించారు. గత ప్రభుత్వం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అందివ్వకపోగా దాదాపు 650 హామీలను ఇచ్చి ఒక్కదాన్ని కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టిన పరిస్థితి. ఇప్పుడు కూడా మనం ఒకటే చెబుతున్నాం మాకు అధికారం ఇస్తే మీ గ్రామాలను మారుస్తాం, మీ పిల్లలకు మంచి బడులు కట్టిస్తాం, మంచి చదువులు చెప్పిస్తాం, మంచి వైద్యం అందుబాటులోకి తీసుకొస్తాం, మహిళలకు చేయూత అందిస్తామని ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తామని కోరుతుంటే ప్రతిపక్షాలు ఏం మాట్లాడుతున్నాయో గమనించండి. ఒకడు అధికారంలోకి వస్తే మా దగ్గర ఎర్రబుక్కు ఉంది, అందులో పేర్లు ఉన్నాయని అంటాడు. అంటే మీరు వేసే ఓటు మీకు మంచి జరగడానికి వేయాలా? వాళ్ల పగలు, ప్రతీకారాలు తీర్చుకోవడానికి వేయాలా? అని మీరందరూ ఆలోచన చేయాలి. ఇంకొకడు మేం అధికారంలోకి వస్తే మీరు గుడుల్లో, బడుల్లో దాచి పెట్టుకోవాలంటాడు. మేం కూడా ఆళ్లగడ్డ వాళ్లమే, గుడుల్లో, బడుల్లో దాచిపెట్టుకోవాల్సిన అవసరం రాదు. కలలు మానుకోండి. అధికారంలోకి వచ్చేది వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ఎగిరేది వైఎస్సార్ కాంగ్రెస్ జెండా అన్నారు.

**జనం కోసం నిలబడిన జగనన్న :** వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజలతో నేరుగా మాట్లాడటం ఈ రోజే ప్రారంభిస్తున్నది కాదు. నేను విన్నాను..నేను ఉన్నాను అంటూ జనం కోసం నిలబడినటువంటి ఒకే ఒక ముఖ్యమంత్రి మన జగనన్న. ఓదార్పులో, పాదయాత్రలో మన నుంచి విన్నారు. దాని ఫలితం ప్రజా ప్రభుత్వం అంటే ఎలా ఉంటుందో, ఎలా ఉండాలో ఈ ఐదేళ్లలో చేసి చూపారు. ఇప్పుడు మళ్లీ వినడానికి వచ్చారు. పేదల కోసం పెత్తందారులందరితో యుద్ధం చేస్తున్నారు. అక్కచెల్లెమ్మల కళ్లల్లో కనిపిస్తున్న ఆనందం నిలబడాలంటే ఏం చేయాలో వినడానికి వచ్చారు. సామాన్యులకు ఇస్తున్నటు వంటి భరోసా శాశ్వతంగా నిలబడాలంటే ఏం చేయాలో అన్న వినడానికి వచ్చారన్నారు.

## అనంతపురంలో కియా మన బ్రాండ్... జాకీ పారిపోవడం జగన్ రెడ్డి బ్రాండ్

● నీళ్లు ఇస్తే బంగారం పండించగల భూములు అనంతపురం సొంతం ● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు





**అనంతపురం,కలంకౌంటర్ :** రేపు ఎన్నికల్లో గెలుస్తున్నాం. ప్రజా ప్రభు త్వాన్ని ఏర్పాటు చేస్తున్నాం. శింగన మలలో ఈ సారి పసుపు జెండా ఎగరే యబోతున్నామని ఇక్కడకొచ్చిన జనం చూస్తే అర్ధమైపోతుంది. ఈ ఎన్నికలు మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు మార్చే ఎన్నికలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సభ కు వచ్చిన ప్రజా ఉధృతి చూస్తుంటే మే 13న జరగబోయే ప్రజా సునామీ కళ్ల కు కనిపిస్తోంది. ఐదేళ్లలో రాష్ట్రానికి, ప్రజలకు జరిగిన అన్యాయాన్ని నెమరు వేసుకుని ఓటు వేయాలి. నరకాసుర వధ చేసి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి గడువు 46 రోజులు మాత్రమే. బటన్ నొక్కా అని చెప్పే జగన్ రెడ్డి బటన్ నొక్కి వేస్తున్నదెంత, బొక్కుతున్నదెంతో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాల్లో జరిగిన అన్యాయం, దోపిడీ గురించి ప్రతి ఇంట్లో చర్చ జరగాలని, రూ.10 ఇచ్చి రూ.100 లాక్కుంటున్న జలగ ఈ జగన్ రెడ్డి అన్నారు. కరెంటు ఛార్జీలు తగ్గిస్తానని ఎన్నికలకు ముందు చెప్పిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వరుసగా పెంచుకుంటూ పోయారని, టీడీపీ హయాంలో రూ.200 ఉండే కరెంటు బిల్లు ఇప్పుడు రూ.1000 అయ్యింది. దీనిపై చర్చించాలి. పెట్రోల్ డీజిల్ ధరలు, ఆర్టీసీ ఛార్జీలు ఎందుకు పెరిగాయో, ఎంతలా పెరిగాయో ప్రజలు ఆలోచించుకోవాలి. చెత్తపై కూడా పన్నేసిన చెత్త ముఖ్యమంత్రి ఈ జలగ. మద్యం క్వార్టర్ అప్పుడు రూ.60 ఉంటే ఇప్పుడు రూ.200 చేశాడు. ధరలు పెంచి, పేదల రక్తం తాగుతూ, తాడేపల్లి కొంప నింపుకుంటున్నాడు. కల్తీ మద్యం తాగి ప్రజల ప్రాణాలు పోతున్నాయి. రేట్లు పెంచుకుంటూ పోవడం ద్వారా మద్య నిషేధం చేస్తానంటూ ప్రజల చెవిలో పూలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. వీరోచితంగా పోరాడే యువత మన రాష్ట్రంలో ఉన్నారు.

## వైసీపీ లో చేరికలు





**ఒంగోలు,కలంకౌంటర్ :** ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు ఎం ఎల్ ఏ బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో వైసీపీ లో చేరారు


## ఇఫ్తార్ విందులో పాల్గొన్న చంద్రబాబు





**కదిరి,కలంకౌంటర్ :** కదిరి పట్టణలోని ఎస్ ఆర్ ఎస్ ఎన్ కళాశాల మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ "రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది. చిత్తశుద్ధితో ముస్లిం సోదరులు దీక్షలు చేస్తారు. ప్రజలు గెలిచి రాష్ట్రం నిలిచేందుకు మీ అందరి సహకారం కోరుతున్నా. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎన్డీయేలో టీడీపీ, జనసేన చేరాయి. ముస్లింల అభివృద్ధికి కృషి చేసింది..చేసేది టీడీపీయే. 1995-2004 వరకు ముస్లింలకు అనేక పథకాలను ప్రవేశపెట్టాం. హజ్ హౌస్ ల. నిర్మాణం, హజ్ యాత్రకు ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు ఉర్దూను రెండో భాషగా ప్రకటించాం. 2014లో అధికారంలోకి వచ్చాక కడప, విజయవాడలో హజ్ హౌస్ ల నిర్మాణాన్ని చేపట్టాం. 90 శాతం మనం పూర్తి చేస్తే 10 శాతం జగన్ ప్రభుత్వం పూర్తి చేయకుండా వదిలేసింది. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీని నెలకొల్పాం. మౌజన్, ఇమామ్ లకు గౌరవ వేతన విధానాన్ని తీసుకొచ్చాం. పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందించాం. భవిష్యత్తులోనూ ముస్లిం సోదరులకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తాం. రాష్ట్రాన్ని ఐదేళ్లలో జగన్ కోలుకోలేని దెబ్బ తీశారు. రాష్ట్రాన్ని కాపాడేందుకే టీడీపీ, జనసేన బీజేపీ కలిసి పోటీ చేస్తున్నాయి. అందరి కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నా..ఆశీర్వదించండని చంద్రబాబు కోరారు.

## జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ కార్యదర్శిగా ఆకేపాటి సుభాషిణి నియామకం



**మంగళగిరి,కలంకౌంటర్ :** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పిఎసి) కార్యదర్శిగా ఆకేపాటి సుభాషిణి ని నియమిస్తూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియామక పత్రాలను ఆమెకు స్వయంగా అందించారు. జరుగుతున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి బాటలు వేస్తూ పార్టీని గ్రామస్థాయిలో నుంచి బూత్ లెవెల్ లో సమన్వయ పరచుకుని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఆమెకు సూచించారు. జనసేన పార్టీ లో తొలి నుంచి వీర మహిళ రాష్ట్రస్థాయి ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ పెద్ద స్థాయిలో మహిళలను పార్టీలోకి ఆహ్వానించి, తిరుపతి నుంచి రాష్ట్రస్థాయిలో అన్ని ప్రాంతాల్లోనూ కమిటీలు ఏర్పాటు చేయడంలోనూ ఆకేపాటి సుభాషిణి చురుగ్గా వ్యవహరించారు. వైఎస్ఆర్సిపి చేస్తున్న జనసేన వ్యతిరేక కార్యక్రమాలను సమర్థవంతంగా అడ్డుకొని మంత్రుల ఆరోపణలకు ధీటుగా సమాధానం చెబుతూ మహిళల్లోనూ ప్రజల్లోనూ జనసేన పార్టీ సిద్ధాంతాలను నమ్మకంగా తీసుకువెళ్లే విధంగా ఆకేపాటి సుభాషిణి నిరంతరం కృషి చేశారు. ఆమె పడుతున్న కష్టాన్ని, పార్టీ పట్ల విధేయతను గుర్తించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆమెకు జనసేన పార్టీ లో కీలకమైన రాజకీయ వ్యవహారాల కమిటీ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆకేపాటి సభాషిని మీడియాతో మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి నన్ను జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ కార్యదర్శిగా నియమించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు ..శక్తి వంచనలేకుండా ఇచ్చిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తానని శిరసు వంచి నమస్కరిస్తున్నాను. జనసేన పార్టీని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మరింత పటిష్ట పరిచే విధంగా శాయ శక్తులా కృషి చేస్తానని వెల్లడించారు.

## లోక హితం,సమాజ సుఖం కోరే బ్రాహ్మణు ని పై దాడి హేయమైన చర్య



**కందుకూరు, కలంకౌంటర్ :** గత రెండు రోజుల క్రితం కాకినాడ శివాలయంలో పూజారిపై రాజకీయ నాయకుడి గుండాగిరినిఖండిస్తూ నిరసనగా శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగాణం లో నిరసన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం నకు బ్రాహ్మణు లు, హిందువులు పాల్గొన్నారు. భగవంతుడికి భక్తులకు అనుసంధాన కర్త అయిన పూజారిపై కాకినాడ శివాలయం లో అమానుషం గా దాడి చేసిన చర్యను తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలు పూజారులలో భయాందోళనలు కల్గిస్తాయని చెప్పారు. పూజరులు లోక హితం కోరేవారని, సర్వ జనుల సుఖం కోరేవారని అటువంటి బ్రాహ్మణ పూజరుల పై దాడిచేసిన వారికి తగిన శిక్ష వేయాలని కోరారు.

## ఏర్పాట్లు పరిశీలన



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం లో ఆదివారం శ్రీ లక్ష్మీ నృసింహ సోమయాజీ వైశ్య సమాజం అధ్యక్షుడు గుడివాడ గున్నయ్య శెట్టి కి అభినందన సభ కు అభినందన సభకు ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు తాడేపల్లి మెహెర్ బాబా, ఉడత్తు కిషోర్, వేముల కృష్ణ, మానేపల్లి సత్యనారాయణ, ఎస్ ఎన్ గుప్తా,యండూరి సురేష్ తదితరులు.

# గురురాజు హెూమియోపతి కాలేజ్ ప్రిన్సిపాల్ గా డి. రమాదేవి



**గుడివాడ,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో గురురాజు హెూమియోపతి కళాశాల నందు కడప నుంచి ఇక్కడ గత 4 సవంత్సరాల క్రితం పనిచేసిన డి.రమాదేవి వారికి ఇదే కళాశాల నందు శాశ్వత ప్రిన్సిపల్ గా ఉన్నతి పొందారు. గురురాజు హెూమియోపతి కళాశాల సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆత్మీయ సన్మానం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక మున్సిపల్ ఆఫీస్ పక్క వీధిలో వాణిజ్య సముదాయం గృహప్రవేశం సందర్భంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యే శ్వరరావు ను సన్మానించిన ఉమ్మడి కృష్ణా జిల్లా టాక్స్ కన్సల్టెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉడత్తు శ్రీనివాసరావు. చిత్రంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీ కృష్ణ, ప్రముఖ వ్యాపారి అన్నం నాని తదితరులు.

# నియోజకవర్గంలో నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర



**గుడివాడ,కలంకౌంటర్ :** నియోజకవర్గ సరిహద్దు అరిపిరాల వద్ద భువనేశ్వరి కి ఘన స్వాగతం పలికిన కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము.,కూటమి పార్టీల నేతలు.

# అమ్మవారికి బంగారు చైన్, సూత్రాలు అందజేత





**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంకు మార్టూరు లోని శ్రీ మహాలక్ష్మి సాయి గ్రానైట్స్ కు చెందిన టి. మల్లిఖార్జున రావు , కుటుంబసభ్యులు శ్రీ అమ్మవారికి అలంకరణ నిమిత్తం కానుకగా 124 గ్రాములు బరువు గల బంగారు చైన్, సూత్రాలు(2) లను ఆలయ అధికారులను కలిసి దేవస్థానాని కి విరాళముగా అందజేసారు.

# కలసికట్టుగా కూటమిని అధికారంలోకి తీసుకువద్దాం - బీజేపీ గుంటూరుజిల్లా అధ్యక్షులు నరేంద్ర



**ప్రత్తిపాడు(గుంటూరు జిల్లా),కలంకౌంటర్ :** ప్రత్తిపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గుంటూరు జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు నరేంద్ర తో పాటు పలువురు బీజేపీ నాయకులు ప్రత్తిపాడు నియోజక వర్గం ఉమ్మడి అభ్యర్థి బూర్ల రామాంజనేయులును కలిశారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజక వర్గంలో బీజేపీ, జన సేన, తెలుగుదేశం కలయిక వల్ల రామాంజనేయులు గారి విజయం మరింత సులువు అయింది అన్నారు . రామాంజనేయులు మాట్లాడుతూ మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు కలసి ఈ ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని పాతాళం లోకి తొక్కాలని అన్నారు. ఉమ్మడి కూటమిని అధికారం లోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజక వర్గ ఉమ్మడి అభ్యర్థి బి.రామాంజనేయులు, ప్రత్తిపాడు నియోజక వర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త కొర్రపాటి నాగేశ్వరరావు, బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు నరేంద్ర మరియు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉదయగిరి అభివృద్ధి మా బాధ్యత

● నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి





**నెల్లూరు,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అశీస్సులతో ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, తాగునీరు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించి ఈ ప్రాంతం సస్యశ్యామలం చేస్తామని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. గురువారం ఉదయగిరి నియోజకవర్గం సీతారాంపురం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ ప్రభుత్వంలో మండలంలో పొలంగారిపల్లి నుంచి గంధంవారిపల్లి వరకు 9 కిలోమీటర్లు, బెడుసుపల్లి నుంచి క్రిష్ణంపల్లె వరకు 10 కిలోమీటర్ల రోడ్డు నిర్మించారని గుర్తుచేశారు. సాగునీటి సరఫరాకు, రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సోమశిల ప్రాజక్టు పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. వెలుగొండ ప్రాజక్టు నుండి నీరు తెప్పిస్తూ మరోవైపు సోమశిల నుండి వచ్చే నీరు చెరువుల్లో నింపి ఈ ప్రాంతానికి సస్యశ్యామలం చేస్తామని, తాగునీటికి సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తామన్నారు. సీతారాంపురంలో చెరువులన్నింటికీ తెలుగుగంగ, సోమశిల నీటితో ప్రతి ఆరు నెలలకు నింపుతాం. దీంతో సాగునీటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. నెల్లూరు ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, పార్టీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, తాను ఈ ప్రాంత అభివృద్ధి, ఇక్కడి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు.

**రాష్ట్రంలో సంక్షేమ పాలన :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున 6 సంవత్సరాలు రాజ్యసభ సభ్యుడిగా హెూదా అనుభవించి, పార్టీకి వెన్నుపోటు పొడిచి పరాయి పంచన చేరిన ఫిరాయింపుదారులను ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించ వద్దని, అటువంటి వారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. చంద్రబాబు 14 సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రంలో కరువు కాటకాలు తాండవించాయని, ప్రజలు నికృష్ట పాలనను చూసారని, అది ప్రజలెవ్వరూ మర్చిపోకూడదని హితవు పలికారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు కు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని గుర్తుచేశారు. దీంతో సుదీర్ఘ పాదయాత్ర చేసి, ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకుని ప్రజల ఆశీర్వాదంతో 2019 మే 30 న పాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించారన్నారు. అప్పుడు వేసిన పునాదులే ప్రస్తుత కురుక్షేత్రంలో జగన్మోహన్ రెడ్డిని విజయపథంలో నడిపిస్తున్నాయన్నారు.

**ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా :** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, మేకపాటి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2012 నుంచి మూడు సార్లు పార్లమెంట్ కి, 2 సార్లు అసెంబ్లీకి పంపించి ఈ ప్రాంత ప్రజలు మేకపాటి కుటుంబ సభ్యులకు ఎంతగానో ఆదరించారని, రానున్న ఎన్నికల్లో మరోమారు మీ అభిమానం చూపించి ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. జగనన్న కాలనీ, ఇతర పెండింగ్ బిల్లు త్వరలో క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే నెల్లూరుకు సంబందించి పెండింగ్ బిల్లులు క్లియర్ చేసామని అన్నారు. అంతకు ముందు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడకు చేరిన జనసమూహం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ఉన్న ప్రేమను తెలియజేస్తుందని అన్నారు. ఈ జనాదరణ చేస్తే సీఎం జగన్ సంక్షేమ పాలనకు ప్రజలు తమ ఓటుతో సరైన న్యాయం చేస్తారని బావిస్తున్నానన్నారు. త్వరలో కొత్త మేనిఫెస్టో రాబోతుందని, సీఎం జగన్ మచ్చలేని పాలన సాగించారన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత గొప్పగా ఎవరూ పరిపాలన చేయలేదని గుర్తు చేశారు. ప్రతిపక్ష తెలుగుదేశం నేతలు వాలంటీర్ల గురించి భయంకరంగా మాట్లాడుతున్నారని, వారు మాట్లాడిన మాట వారికే చెప్పుతో కొట్టినట్టు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఇక్కడ ఉండేది ఒకటే పార్టీ, అది వైఎస్సార్సీపీ. ఇక్కడ ఉన్నవారంతా వైఎస్సార్సీపీ అభిమానులే. ఇక్కడకు ఎంపీ అభ్యర్థిగా విజయసాయి రెడ్డి రావడం మన అదృష్టమని అన్నారు. వైఎస్సార్సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు సీతారంపురం మండలంలో 5వేలకు మించి మెజారిటీ వచ్చేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

# దివ్యాంగులకు, వృద్ధ ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి. జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా..



**బాపట్ల,కలంకౌంటర్ :** దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు ప్రత్యేక సదు పాయాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు కల్పించే అంశంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. 14,525 మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, 85 సంవత్సరాలు దాటిన వృద్ధ ఓటర్లు 8,633 మంది ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అన్ని నియోజకవర్గాలలో ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గాలు, పోలింగ్ కేంద్రాల వారీగా వీల్ చైర్స్ ఏర్పాటుపై ఆర్ ఓ ల నుంచి నివేదిక తెప్పించుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులు, వృద్ధుల కొరకు తప్పనిసరిగా ర్యాంప్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు వచ్చేలా వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయా లన్నారు..దివ్యాంగులు, వృద్ధ ఓటర్లు సులభతరంగా ఓటు వేసేలా స్నేహపూర్వక వాతావరణం కల్పించాల్సిన ప్రాథమిక బాధ్యత అధికారులపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా చెప్పారు. వృద్ధులు, దివ్యాంగుల కొరకు హెూమ్ ఓటింగ్ విధానాన్ని ఎన్నికల కమిషన్ నూతనంగా ప్రవేశపెట్టిందన్నారు. "సక్ష్యం యాప్" లో వృద్ధు లు, దివ్యాంగులు తమ పేర్లు ముందస్తుగా నమోదు చేసుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. హెూమ్ ఓటింగ్ విధానంపై ఆరు నియోజకవర్గాలలో అధికారులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే సదరు ఓటర్లు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, పిడబ్ల్యూడి ఓటర్ల నోడల్ అధికారి గుణశీల, డీఈవో నారాయణరావు, డిఆర్డిఏ పిడి వై.పిచ్చిరెడ్డి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంలోకి క్యూ కడుతున్న వైసీపీ నేతలు..





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మంచి ప్రభుత్వం ఏర్పడాలంటే అది చంద్రబాబు తోనే సాధ్యం. 49 50 వార్డులో పార్టీలో జాయిన్ అయినా ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నాను. గనిపిశెట్టి గోపాల్, పడమట నాగరాజు ఆధ్వర్యంలో తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర అధ్యక్షతన వైసిపి పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు. గనిపిశెట్టి గోపాల్ మాట్లాడుతూ.... సామాన్య ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారు. బాత్రూం గోడ పడిపోయి గోడ కట్టాలన్న సచివాలయల పర్మిషన్ తీసుకోవలసిన దుస్థితి. కొల్లు రవీంద్ర హయాంలో ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల ను సహకారం చేయడానికి ఇల్లు కట్టించి ఇస్తే పేర్ని నాని కి వాటిని ఇవ్వడానికి మనసు రావడం లేదు. ఈసారి గెలిచేది తెలుగుదేశం ప్రభుత్వమే కొల్లు రవీంద్ర మళ్ళీ మంత్రి అయి ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలను సాకారం చేస్తాం. వైసీపీ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో కన్వీనర్ రజనాల శివ, సీనియర్ నాయకులు రేఖపల్లి ప్రసాద్, గృహ సారథి పచ్చిగోళ్ల సాయి, జోగి గోపి, పాలూరి రెడ్డి, జోగి నాగప్రసాద్, మోదుగుమూడి వంశీ, ఈడే త్రినాథ్,ఎండి ఖలిసా, పెనుబోతు వెంకటేశ్వరరావు, శీలం శ్రీనివాస్, లింగం శ్రీను, బండి రాజు, వెన్నెల గణేష్, జోగి గణేష్, వక్కలగడ్డ పవన్ కుమార్, మోటుపల్లి దుర్గాప్రసాద్, ఇజ్జినేని శ్రీనుబాబు ,జోగి వెంకటేష్, లింగం మహేంద్ర, ఆకుల మనీష్, కొండారెడ్డి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, జనసేన నేత మాదివాడ రాము, వాలిసెట్టీ తిరుమల రావు,గోవింద్, 49,50 డివిజన్ తెలుగుదేశం, జనసేన పాల్గొన్నారు.





# టీడీపీ నుంచి వైసీపీ లో చేరికలు

-మచిలీపట్నం,కలంకౌంటర్ :

# నా దగ్గర డబ్బులేకే పోటీ చేయట్లేదు: నిర్మల...



**న్యూఢిల్లీ, కలంకౌంటర్ :** ఎన్నికల్లో ఖర్చుపెట్టేందుకు అవసరమైన డబ్బు తన వద్ద లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా పేర్కొన్నారు. అందుకే తాను లోక్సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలిపారు. 'ఏపీ లేదా తమిళనాడు నుంచి పోటీ చేసేందుకు పార్టీ నాకు ఛాన్స్ ఇచ్చింది. ఓ పది రోజులు ఆలోచించి, కుదరదని చెప్పా. నావద్ద డబ్బు లేదు. ఏపీ, తమిళనాడులో కులం, మతం వంటివాటినీ పరిగణిస్తారు. అందుకే చేయనని చెప్పేశా' అని వెల్లడించారు.

# నాలుగో వార్డులో ప్రచారాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని

● ఎమ్మెల్యే కొడాలి నాని సంచలన వ్యాఖ్యలు



**గుడివాడ,కలంకౌంటర్ :** అర్హత ఉండి గుడివాడ నియోజక వర్గంలో ప్రభుత్వ సహాయం అందలేదు.... ఇళ్ల స్థలాలు రాలేదని ప్రతిపక్షాలు ఒక్కరితో చెప్పించినా ఎన్నికల్లో పోటీ చేయను. 20 సంవత్సరాల పేదల ఇళ్ల స్థలాల అప్పును రూపాయి కట్టించుకొని రద్దు చేసిన చరిత్ర సీఎం జగన్ ది. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో రుణం రద్దుచేసి.... పేదలకు పట్టా రిజిస్ట్రేషన్ చేశారని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానని సవాల్. సీఎం జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో లబ్ధిదారులను రుణ విముక్తులను చేస్తాం. వన్ టైం సెటిల్మెంట్ ద్వారా రుణాలన్నీ రద్దు చేసే బాధ్యత నాది. సీఎం జగన్ ది. జగన్ ప్రభుత్వ పాలన దేశ చరిత్రలోనే రికార్డ్ .... స్వర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది. కులాలు, మతాలు, పార్టీలకతీతంగా ప్రభుత్వ సాయాన్ని ప్రతి ఒక్కరికి అందించడాన్ని గర్వంగా భావిస్తున్నాం.

# వైస్ చైర్మన్ గా చిన్ని రామ సత్యనారాయణ



**ద్వారకా తిరుమల,కలంకౌంటర్ :** ద్వారకా తిరుమల శ్రీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణమండపం ట్రస్ట్ వైస్ చైర్మన్ గా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామసత్యనారాయణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ పొత్తు లో అసలు ధర్మమే లేదు

● త్యాగాలు అన్ని జనసేన వాళ్ళు బీజేపీ వాళ్ళం చేసాం తప్పితే..




**విజయవాడ, కలంకౌంటర్ :** చంద్రబాబుకి ఆయన కొడుక్కి ఆయన బావమరిదికి అయన కొడుకు తోడల్లుడికి అందరికి సీట్లు వచ్చాయి: పరిపూర్ణానంద

# మేమంతా సిద్ధం - యాత్ర

● ఆళ్లగడ్డలో సీఎం జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు టీడీపీ నేతలు.



**ఆళ్లగడ్డ,కలంకౌంటర్ :** వైఎస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, అఖిలభారత బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు కాశీభట్ల సాయినాథ్ శర్మ, టీడీపీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఆర్టీసీ మాజీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, బనగానపల్లె నియోజకవర్గం కోయిలకుంట్ల మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ వీ ఎస్ కృష్ణమూర్తి(లాయర్ బాబు) సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# ఇవి మన తలరాతలు మార్చే ఎన్నికలు: ఎర్రగుంట్ల గ్రామంలో ముఖా- ముఖి కార్యక్రమంలో సీఎం జగన్

● ఇంత చిన్నోడు చేసిన పనులను 14 ఏళ్ల అనుభవం చేయగలిగిందా?





**ఆళ్లగడ్డ,కలంకౌంటర్ :** రాష్ట్రం విడిపోయిన తరువాత నాకంటే ముందు 75 ఏళ్ల ముసలాయన పరిపాలన చూశారు. ఆయన 14 ఏళ్లు సీఎంగా పని చేశారు. 45 ఏళ్ల రాజకీయ అనుభవం ఆయనకుఉంది. నేను చాలా చిన్నవాడిని, వయసులో కూడా చిన్ననే. ఇంత చిన్నోడు చేసిన పనులు ఇదే గ్రామంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తులు మీ గ్రామంలో చేశారా?ఆలోచన చేయండి. ఒకసారి ఓటువేసే సమయంలో ఆలోచన చేయండి. మనం వేసే ఈ ఓటు మన భవిష్యత్ కోసమే వేస్తున్నాం. మ్మెల్యేకో, ఎంపీకో కాదు మీరు ఓటు వేసేది..మన తలరాతలు మార్చే ఎన్నిక ఇది.

# సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి : యార్లగడ్డ

**గన్నవరం,కలంకౌంటర్ :** గడిచిన అయిదేళ్ల కాలంలో ఆగిపోయిన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని గన్నవరం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్ల కాలంలో రూ. 68వేల కోట్ల రూపాయలను సాగినీటి ప్రాజెక్టులపై ఖర్చు చేసిందని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులను నిర్మించడం వల్ల అటు రైతాంగానికే కాకుండా ఇటు పరిశ్రమలకు కూడా ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు వ్యవస్థల్లో, విధానాల్లో మార్పులు కోరుకుంటున్నారని, మరో 50 రోజుల్లో ప్రజలందరి సహకారంతో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు ఇవ్వటంతో పాటు పింఛన్ దారులకు ప్రతి నెల ఒకటో తేదీ నే పింఛను అందిస్తామన్నారు.



దివాలా తీసిన రాష్ట్రానికి జవసత్వాలు అందించాలనే లక్ష్యంతో బిజెపి జనసేన పార్టీలు ఎన్నికల పొత్తు పెట్టుకున్నాయని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఏడుసార్లు కరెంటు చార్జీలు పెంచారని, తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కరెంట్ చార్జిలు పెంచే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అన్న క్యాంటీన్ తెరిచి పేదలకు ఆకలిని తీరుస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాసిరకం మధ్యాన్ని నిర్మూలిస్తామని, గంజాయి, డ్రగ్స్ ను పూర్తిగా అరికడతామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో పేద ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పథకాలు ఉన్నాయని పేదలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వటంతో పాటు పేద విద్యార్థుల ఉన్నత చదువులకు కలలకు రెక్కల పథకం ద్వారా ప్రభుత్వ హామీతో రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో విజ్ఞతతో అలోచించి టీడీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి జేసీబీ పాలనకు చరమగీతం పాడాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు.







## మంత్రి తానేటి వనిత ప్రచారం

-గోపాలపురం, కలంకౌంటర్ :

# నూతన కార్యాలయం ప్రారంభించిన వై వి సుబ్బారెడ్డి







**విశాఖపట్నం,కలంకౌంటర్ :** విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ %డ% రాజ్యసభ సభ్యులు డాక్టర్ వైవి సుబ్బారెడ్డి. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి , విశాఖ ఉమ్మడి జిల్లా డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , నగర మేయర్ గోలగాని హరి కుమారి , పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు ,ఎమ్మెల్సీ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరదు కళ్యాణి , మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ పరిశీలకులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోండా ఉమా భవిష్యత్తు రాజకీయ సన్యాసం తీసుకోవడమే

● వైస్సార్సీపీ సెంట్రల్ నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు





**విజయవాడ,కలంకౌంటర్ :** ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు వైస్సార్సీపీ సెంట్రల్ నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు గురువారం నియోజకవర్గంలో స్థానిక 29వ డివిజన్ మధుర నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, తదితరులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న హయాంలో చేకూరిన లబ్దిని వివరిస్తూ కరపత్రం అందచేసి ప్రజలతో మాట్లాడుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ డివిజన్ పర్యటనలో భాగంగా 29 వ డివిజన్ లో పర్యటించడం జరిగిందన్నారు. అందరితో కలిసి పర్యటించామన్నారు. ఆర్ యు బి కొంత ఆలస్యం అయిందని, కొద్ది రోజుల్లో అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యలు కొంత చెప్పారని, వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు మీటింగ్ లకు స్పందన కరువు అయిందని, ప్రజలు జగన్ సభలకు వేలాదిగా వస్తున్నారన్నారు. బోండా ఉమా ఎమ్మెల్యే గా



ఉన్నపుడు ప్రజలకు ఏమి చేశారో సమాధానం చెప్పాలన్నారు. బోండా భవిష్యత్తు రాజకీయ సన్యాసం తీసుకోవడమే అని తెలిపారు.

# గడప గడపకు పేర్ని కిట్టు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం గిలకలదిండిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఆధ్వర్యంలో ఘనంగా ముందుకు సాగుతున్న గడప గడపకు సంక్షేమం కార్యక్రమం.





Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com